DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, డిసెంబర్ 20, 2025

## పర్యావరణ పరిరక్షణకై గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

- ప్రతీ ఒక్కరు భాద్యతగా మొక్కలు నాటాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత

భద్రాచలం పట్టణంలో గత పద్నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా పర్యావరణ హితం కోసం మొక్కలు నాటి, వాటిని వృక్షాలుగా మారుస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని, ప్రతీ ఒక్కరు తమ వంతు భాద్యతగా మొక్కలు నాటాలని, నిజామాబాద్ మాజీ ఎం. పి., తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత అన్నారు. - డిడి 9 వార్త, భద్రాచలం



11 లో








### ఆయన సామాజిక వర్గమైతే చాలు

# కాపు కాసేస్తాడు

### ఫ్రెండ్లీ పోలీసింగ్ కు మంగళం

- ఫిర్యాదుదారులు వస్తే కస్సుబుస్సు మంటాడు
- దూషణలు దురుసు ప్రవర్తన ఆయన నైజం
- ఆటకెక్కుతున్న సమన్యాయం
- అక్కడంతా అధికార దుర్వినియోగం
- మహిళలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- పోలీస్ వ్యవస్థ పై సన్నగిల్లుతున్న నమ్మకం
- సేవా కార్యక్రమాల మాటన అవినీతి తంతు
- అనుకూలంగా ఉంటే సరే... లేదంటే కిరికిరే
- వైరాలో ప్రజలు హైరానా
- అనైతికంగా ఓ పోలీస్ అధికారి ప్రవర్తన

వివరాలు 2 లో

ప్రజలకు భరోసాగా నిలవాల్సిన ఓ పోలీస్ అధికారి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న తీరు వల్ల న్యాయం అన్యాయం వైపు మొగ్గు చూపుతుంది. భద్రత కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లే ఫిర్యాదు దారులు స్టేషన్ మెట్లు ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నాయి. స్నేహపూర్వకమైన పోలీసింగ్ విధానానికి స్వస్తి పలికిన ఆ అధికారి ఫిర్యాదుదారుల పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తూ వ్యవస్థ పై నమ్మకాన్ని లేకుండా చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చేవారిపట్ల గౌరవప్రదంగా ఉండాలనే ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలకు ఆ అధికారి విలువ ఇవ్వరు సరి కదా తన సొంత ఎజెండా తో విధులను నిర్వర్తిస్తూ పోలీ సింగ్ లో మోనార్కిజాన్ని ప్రదర్శిస్తుంటారు. జనాన్ని భయ పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆ అధికారి తీరు పై సర్వత్రా విమర్శల వ్యక్తం అవుతున్నాయి.. తన అనుకూలతకు అనుగుణంగానే ఆయన విధులు నిర్వర్తిస్తున్న తీరు ఉంటుంది. దీనికి తోడు అవినీతి అక్రమ సంపాదన విషయంలోనూ ఆయన తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారట తన సామాజిక వర్గానికి అనుకూలంగా వారు తప్పు చేసిన కాపాడే దిశగా ఆ పోలీస్ అధికారి అడుగులు ఉంటాయని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోని వైరాలో ఓ పోలీస్ అధికారి తీరు తో అక్కడి ప్రజలు పడుతున్న హైరానాపై డిడి 9 వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం... - డిడి 9 వార్త, వైరా క్రైమ్

### ఇసుక క్వారీలలో బినామీల జోక్యం వద్దు

- ఇసుక క్వారీలు గిరిజన మహిళలే నడపాలి
- గోమ్ముగూడెంలో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఐటీడీఏ పీవో రాహుల్

6 లో

### భద్రాచలంలో వీధి కుక్కల స్వైరవిహారం

- భయంగుప్పిట్లో కాలనీవాసులు
- చిన్నారిపై దాడి..పట్టించుకోని పంచాయతీ అధికారులు

12 లో



ముస్తాబైన దక్షిణ అయోధ్య

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రం అధ్యయనోత్సవాలకు ముస్తాబైంది. భూలోక వైకుంఠంగా పిలిచే భద్రగిరిపై శ్రీ సీతారామచంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు డిసెంబర్ 20 శనివారం నేటి నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. జనవరి 12 వరకు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులు రామయ్యను వివిధ అవతారాల్లో దర్శించుకుని తరించే ఘడియలు ఆసన్నమయ్యాయి. - భద్రాచలం, (డిడి 9 వార్త)

## భద్రగిరిలో వైకుంఠ శోభ

### నేటి నుంచే 'అధ్యయనోత్సవాలు'

- దశావతారాల్లో దర్శనమివ్వనున్న రామయ్య
- 29న కనువిందుగా గోదావరిలో హంసవాహనంపై తెప్పోత్సవం
- 30న ముక్కోటి ఏకాదశి.. ఉత్తర ద్వార దర్శనం
- జనవరి 16న భద్రాద్రి ప్రత్యేకం 'విశ్వరూప సేవ'

12 లో






## ఆయన సామాజిక వర్గమైతే చాలు

# కాపు కాసేస్తాడు



## ఫ్రెండ్లీ పోలీసింగ్ కు మంగళం

- ఫిర్యాదుదారులు వస్తే కస్సుబుస్సు మంటాడు
- దూషణలు దురుసు ప్రవర్తన ఆయన నైజం
- ఆటకెక్కుతున్న సమన్యాయం
- అక్కడంతా అధికార దుర్వినియోగం
- మహిళలు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- పోలీస్ వ్యవస్థ పై సన్నగిల్లుతున్న నమ్మకం
- సేవా కార్యక్రమాల మాటన అవినీతి తంతు
- అనుకూలంగా ఉంటే సరే... లేదంటే కిరికిరే
- వైరాలో ప్రజలు హైరానా
- అనైతికంగా ఓ పోలీస్ అధికారి ప్రవర్తన

**ప్రజలకు భరోసాగా నిలవాల్సిన ఓ పోలీస్ అధికారి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న తీరు వల్ల న్యాయం అన్యాయం వైపు మొగ్గు చూపుతుంది. భద్రత కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లే ఫిర్యాదుదారులు స్టేషన్ మెట్లు ఎక్కాలంటే భయపడే పరిస్థితి నెలకొన్నాయి. స్నేహపూర్వకమైన పోలీసింగ్ విధానానికి స్వస్తి పలికిన ఆ అధికారి ఫిర్యాదుదారుల పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తూ వ్యవస్థ పై నమ్మకాన్ని లేకుండా చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చేవారిపట్ల గౌరవప్రదంగా ఉండాలనే ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలకు ఆ అధికారి విలువ ఇవ్వరు సరి కదా తన సొంత ఎజెండాతో విధులను నిర్వర్తిస్తూ పోలీ సింగ్ లో మోనార్కిజాన్ని ప్రదర్శిస్తుంటారు. జనాన్ని భయ పెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆ అధికారి తీరుపై సర్వత్రా విమర్శల వ్యక్తం అవుతున్నాయి.. తన అనుకూలతకు అనుగుణంగానే ఆయన విధులు నిర్వర్తిస్తున్న తీరు ఉంటుంది. దీనికి తోడు అవినీతి అక్రమ సంపాదన విషయంలోనూ ఆయన తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారట తన సామాజిక వర్గానికి అనుకూలంగా వారు తప్పు చేసిన కాపాడే దిశగా ఆ పోలీస్ అధికారి అడుగులు ఉంటాయని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోని వైరాలో ఓ పోలీస్ అధికారి తీరు తో అక్కడి ప్రజలు పడుతున్న హైరానాపై డిడి 9 వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం.**



**డి డి 9 వార్త వైరా క్రైమ్ :**

వైరాలోని ఓ పోలీస్ అధికారి తీరుతో అక్కడి ప్రజలు నానా హైరానా పడుతున్నారు. పారదర్శకంగా పక్షపాత వైఖరికి దూరంగా పనిచేయాల్సిన ఆయన ప్రజలకు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు భయాందోళన కలిగించే విధంగా పనిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. భరోసాని వ్వాల్సిన పోలీస్ స్టేషన్ ని భయానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనతను సాధించిన ఆ అధికారి ప్రజల పట్ల పరుషంగా వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఆయన మాట వింటే సరే లేదంటే ఇబ్బందులు తప్పవనే పరిస్థితులు వైరాలో చోటుచేసుకున్నాయి. ఫిర్యాదుదారు ల పట్ల అసభ్య పదజాలంతో విరుచుకు పడడం చిన్న చిన్న విషయాలకే బెదిరింపులు గద్దింపులు చేయడం వంటి పరిణామాలు నేపథ్యంలో వైరా పోలీస్ స్టేషన్లో అడుగుపెట్టాలంటే జనం భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. తన అవసరాలకు అనుకూలతకు అనుగుణంగా విధులను నిర్వర్తిస్తున్న ఆ అధికారి అవినీతి విషయంలోనూ ఆరితేరి ఉన్నారని ,పలు కేసుల్లో నిందితులను కాపాడుతూ నిర్దోషులను సైతం ఇరికించే ప్రయత్నాలను చేస్తారనే అభియోగాలను ఎదుర్కొంటున్నారు. గంజాయి లాంటి కేసుల్లో సైతం పక్కదారి వ్యవహారాలకు పాల్పడ్డారని విమర్శలు ఉన్నాయి. నిజమైన నిందితులను పక్కనపెట్టి నిర్దోషులను ఇరికిస్తారనే ప్రచారాలు సైతం జరుగుతున్నాయి. ఈ అధికారి కారణంగా అనేకమంది మానసిక శారీరక వేధింపులకు గురయ్యారు. కనీసం మహిళలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల కూడా ఆయన బాధ్యతగా స్పందించే పరిస్థితి లేదట. సున్నితమైన విషయాల్లో సైతం సరిగా స్పందించకపోవడం కేసుల్లో పురోగతి సైతం ప్రశ్నార్థకంగా మారడం వంటి పరిణామాలు అధికారి పనితీరు పై అనుమానాలకు తా విస్తున్నాయి పోలీస్ ఉన్నతాధికారులు వైరా లో జరుగుతున్న ఈ అనైతిక తంతుపై స్వతంత్ర విచారణ జరిపించడం స్టేషన్ రికార్డులు సిసి ఫుటేజ్ లు పరిశీలిస్తే అనేక నిజాలు వెలుగు చూసే అవకాశాలు ఉంటాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వైరా పట్టణంలో పోలీసింగ్ పరంగా సమన్యాయం జరిగే పరిస్థితి లేదనేది అక్కడ చర్చనీయాంశంగా మారిన విషయం. వైరా పోలీస్ స్టేషన్ అంటే అధికార దుర్వినియోగం సామాన్యులకు ఫిర్యాదుదారులకు ప్రజలకు భయాన్ని పరిచయం చేయడం అనే ప్రచారం విస్తృతంగా సాగుతుంది.

### సామాజిక వర్గానికి అనుకూలంగా

పోలీస్ ఉద్యోగం అంటేనే తరతమ భేదం లేకుండా పనిచేసి బాధ్యతాయుతమైన వ్యవస్థ. అలాంటి వ్యవస్థలో కులాలకు మతాలకు ప్రాధాన్యత ఇచ్చేలా అధికారుల పనితీరు ఉండకూడదు స్టేషన్ కు వచ్చేవారు ఏ సామాజిక వర్గమైన సమన్యాయం చేయడం వంటి గురుతరమైన బాధ్యతను మోయాల్సిన పోలీస్ అధికారి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే ఆ వ్యవస్థకే మాయని మచ్చగా అధికారుల పనితీరు నిలుస్తుంది. అయితే వైరాలో ఓ పోలీస్ అధికారి మాత్రం తన సామాజిక వర్గానికి అండగా ఉంటూ వారికి భరోసానిస్తూ వారుతప్పు చేసినా "కాపు" కాసే బాధ్యతను మోస్తున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన నేతలకు మీడియాకు అనుకూలంగా ఉంటూ వారు చెప్పినట్లు వింటూ వారి అండదండలతో సదరు పోలీస్ అధికారి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారనేది ప్రధాన అభియోగం. మరోవైపు సేవా కార్యక్రమాల పేరుతో ఆ పోలీస్ అధికారి అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. చిన్న చిన్న సేవా కార్యక్రమాల ద్వారా తనకు అనుకూలమైన వారితో పెద్ద ఎత్తున ప్రచారం చేయించుకుంటూ ఆ సేవ మాటను కూడా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి

### ఉన్నతాధికారులు స్పందించాలి

వైరాలో ఓ పోలీసు అధికారి తీరు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదుదారులు భయభ్రాంతులకు గురవుతున్నారంటూ వస్తున్న ఆరోపణలపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రత్యేక విచారణ ద్వారా ఆ అధికారి పనితీరుపై ప్రజల నుండి వివరాలు సేకరించి తప్పిదాలు జరిగితే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గౌరవప్రదమైన పోలీస్ వ్యవస్థకు వైరాలో మాయని మచ్చ ఏర్పడుతుందనే ఆరోపణ నేపథ్యంలో ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకోవాల్సిందే.

# పురావస్తు శాఖ అనాలోచిత దౌర్జన్యం

- **రామప్ప రైతుల జీవనాధారంపై దెబ్బ**
- **కాలువను పునరుద్ధరించాలని రైతుల డిమాండ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం పరిసర ప్రాంతంలో ఉన్న వందల సంవత్సరాల పురాతన సాగునీటి కాలువను ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా పూడ్చివేయడం ద్వారా పురావస్తు శాఖ అనాలోచిత దౌర్జన్యానికి పాల్పడిందని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

ఈ కాలువ ద్వారా ఇప్పటివరకు 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు సాగునీరు అందుతూ ఉండేది. ఈ కాలువే గ్రామంలోని చిన్న మరియు సన్నకారు రైతుల కుటుంబాలకు ఏకైక జీవనాధారం.

రామప్ప దేవాలయ అభివృద్ధి నిమిత్తం సుమారు 40 సంవత్సరాల క్రితం రైతులు తమ పట్టా భూములను దేవాదాయ శాఖకు అప్పగించినప్పటికీ, సాగునీటి హక్కును ఎప్పుడూ వదులుకోలేదని రైతులు స్పష్టం చేస్తున్నారు.

అయితే ఇటీవల పురావస్తు శాఖ మరియు దేవాదాయ శాఖకు చెందిన అధికారులు, ఇరిగేషన్ శాఖ అనుమతి లేకుండానే, రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే, ఎలాంటి ప్రత్యామ్నాయ సాగునీటి ఏర్పాట్లు చేయకుండా, ఈ కీలకమైన పురాతన కాలువను పూర్తిగా పూడ్చివేశారు.

ఇది కేవలం అధికార నిర్లక్ష్యం కాదు, రైతుల జీవనంపై జరిగిన దౌర్జన్య చర్యగా రైతులు అభివర్ణిస్తున్నారు.

ఈ చర్య కారణంగా ప్రస్తుతం 100 ఎకరాలకు పైగా సాగు భూములు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. మరో 15 రోజులలో రబీ పంట వేయాల్సిన అత్యంత కీలక సమయం ఉండటంతో రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదనలో ఉన్నారు.

గ్రామంలోని రైతులందరూ సాధారణ చిన్న, సన్నకారు రైతులే. సాగు నీరు అందకపోతే పంటలు నాశనం కావడం, అప్పుల భారం పెరగడం, కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రైతు కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురై, ఆత్మహత్యల అంచుకు చేరుకునే ప్రమాదం ఉందని రైతులు కన్నీళ్లతో హెచ్చరిస్తున్నారు.

ఈ దౌర్జన్య చర్యపై రైతులు ములుగు జిల్లా కలెక్టర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్కతో పాటు పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు అత్యవసర ఫిర్యాదులు అందజేశారు.

**రైతుల డిమాండ్లు:**

అనుమతి లేకుండా పూడ్చివేసిన పురాతన సాగునీటి కాలువపై తక్షణ విచారణ

కాలువను యథాతథంగా పునరుద్ధరించడం లేదా వెంటనే ప్రత్యామ్నాయ సాగునీటి ఏర్పాటు

రబీ పంట కాలం వృథా కాకుండా అత్యవసర చర్యలు

రైతుల జీవనాన్ని ప్రమాదంలోకి నెట్టిన అధికారులపై బాధ్యత నిర్ధారణ

పాలంపేట రైతుల సమస్యను ప్రభుత్వం అత్యవసర మానవీయ మరియు రైతు జీవన సంక్షోభంగా పరిగణించి తక్షణమే స్పందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

సాగునీరు లేకుండా రైతు జీవితం అసాధ్యం అని రైతులు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు.

# కాంగ్రెస్ నేతృత్వంలో సర్పంచ్ ఉప సర్పంచ్లకు ఘన సన్మానం..

- **ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**



**కరకగూడెం, డిసెంబర్ 19 (డి డి 9 వార్త)..**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రజా ప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ. మండలంలో అఖండ విజయాన్ని సాధించేందుకు కీలక పాత్ర పోషించిన మండల నాయకత్వానికి, అభ్యర్థులకు ఎమ్మెల్య పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు.

గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, త్రాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా అందుబాటులో ఉండాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, TPCC మెంబర్ చందా సంతోష్, టిడిపి మండల అధ్యక్షులు సిరి శెట్టి కమలాకర్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర సురేష్, తోలెం నాగేశ్వరరావు, పోలేబోయిన తిరుపతయ్య, నాగబండి వెంకటేశ్వర్లు, బిజ్జ రామనాథం, వట్టం సురేందర్, ఎట్టి నరసయ్య, కునుసోత్ సాగర్, ముంజాల సాయిబాబా,జలగం కృష్ణ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

**మంథని, డిసెంబర్ 19: (డిడి 9 వార్త);**

యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని సీయోను చర్చ్ పాస్టర్ కలువల సామ్యూల్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అడవి శ్రీరాంపూర్ ముత్తారం గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించి, క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీయోను సంఘముల పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్ మంథని ప్రసాద్, ఈర్ల సదానందం, పెద్దులు (తిమోతి), పారునంది కొమురయ్య, శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు





# సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలి: ఎస్పీ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**

సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించాలని పోలీసు శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నంలో భాగంగా,సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాన కల్పించే వివిధ రకాల ఆన్లైన్ మోసాలను సూచించే పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆవిష్కరించారు. ఆకర్షణీయమైన ప్రకటనలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మిస్తూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలను పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేయరాని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని గుర్తించాలని అన్నారు. నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ యాప్లను, వెబ్‌సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెప్తుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా లింకులు పంపి మోసపూరిత వాగ్దానాలతో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరస్తులు పన్నిన మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా లింకులు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణ కిషోర్, గంద్రతి మోహన్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



# లద్నాపూర్‌లో గోదా రంగనాయక ఆలయంలో ఘనంగా ధనుర్మాస వేడుకలు

**మంథని డిసెంబర్, 19 (డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో గల శ్రీ గోదా రంగనాయక ఆలయంలో ధనుర్మాస వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళా భక్తులు ఆలయానికి చేరుకుని గోదాదేవి, రంగనాయక స్వాములకు ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించారు. సుప్రభాత సేవ, విశేష అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ధనుర్మాస ప్రాధాన్యతను వివరిస్తూ ఆలయ పూజారులు ప్రవచనం చేయగా, భక్తులు భజనలు, నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తిమయంగా మార్చారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరిన ఉపసర్పంచ్

- **బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని డిసెంబర్ 19 (డిడి 9 వార్త);**

మంథని పట్టణం రాజగృహలో కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఎరుకల పల్లవి శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెరపల్లి 6వార్డ్ మెంబర్ ఆకుల సరిత రమేష్, ఎరుకల లక్ష్మణ్ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు ఆళ్ళ మోహన్ రావునీ తొలగించండి

- **మండల అధ్యక్షుడికి వినతి పత్రం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు**
- **జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్తా...**
- **మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు**

**బోనకల్,డిసెంబర్ 19,(డీడీ 9వార్త):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు ఆళ్ళ మోహన్ రావు నీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుంచి,గ్రామ శాఖ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన వినతి పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనకు అందజేశారు,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని సిపిఎం పార్టీని ఏకగ్రీవం చేసేందుకు గ్రామంలో ఉన్న ఎవరికి తెలియపరచకుండా సిపిఎం నాయకులతో మాట్లాడుకోవడం,గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులకు ఓట్లు వేయొద్దంటూ చేసిన ప్రచారాన్ని ఆధారాలతో వినతి పత్రం ద్వారా మండల అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లారు,గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీని ప్రత్యక్షంగా బలహీనపరచాలని చేసిన చర్యలను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు అందజేసి అనంతరం చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గండమాల రామారావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉసికల రమేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొర్రెముచ్చు ఆనందరావు,పంది రామారావు,ఉసికల సురేష్,గొడుగు కృష్ణ,డేగల వేలాద్రి,పిట్టల సురేష్,పంది వీరబాబు ఉన్నారు.



# కక్కెర్ల మహేష్ గౌడ్ ను ప్రభుత్వం ఆదుకోవాలి

**గోవిందరావుపేట, డిసెంబర్ 19 డి డి 9 వార్త**

తాటి చెట్టు పైనుండి జారి కిందపడిన కక్కెర్ల మహేష్ గౌడ్ ప్రమాదంపై కల్లు గీత కార్మికసంగం స్పందించింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహేష్‌కు ప్రభుత్వం వెంటనే * రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా* ప్రకటించాలని కల్లు గీత కార్మికసంగం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో, విధి నిర్వహణలో భాగంగా పస్రా గ్రామానికి చెందిన మహేష్ గౌడ్ తాటి చెట్టుకు ఎక్కుతుండగా, కాలు జారి కిందపడినట్లు సమాచారం. ప్రమాదంతో మహేష్‌కు చేయివిరిగిన గాయం, ఎముక బయటికొచ్చేంత తీవ్రమైన విరుగుడు, అలాగే కాళ్లు, ఛాతి, నడుము భాగాలకు తీవ్రమైన గాయాలు జరిగినట్టు తెలిపారు.

గాయపడిన మహేష్‌ను సొసైటీ అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్, తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు కలిసి 108 వాహనంలో ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని బాధిత కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడకముందే ప్రభుత్వం స్పందించాలి, తాడి కార్పొరేషన్ ద్వారా కూడా ప్రత్యేక సహాయం అందించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం గాయపడిన గీతకార్మికుడి పరిస్థితిని అంచనా వేసి వెంటనే సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు.



# ఇంటి నుంచే యూరియా బుకింగ్ సౌకర్యం

- **కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త నిర్ణయం....**
- **ఇక క్యూలు, దళారుల బెడదకు చెక్.....**



**మంథని, డిసెంబర్ 19(డిడి 9 వార్త):**

రైతులకు ఎరువుల కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. యూరియా కోసం ఇకపై రైతులు డీలర్ల వద్ద క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. డిజిటల్ విధానంలో అమలు చేయనున్న ఈ కొత్త వ్యవస్థతో రైతులకు నేరుగా లాభం చేకూరనుంది.

**కొత్త విధానం ఎలా పనిచేస్తుంది?**

ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన అధికారిక మొబైల్ యాప్ / వెబ్ పోర్టల్ ద్వారా రైతులు తమ

**ఆధార్ నంబర్**

**రైతు భరోసా / పాస్‌బుక్ వివరాలు**

**సాగు విస్తీర్ణం ఆధారంగా**

యూరియాను ముందుగానే బుక్ చేసుకునే అవకాశం కల్పించారు. బుకింగ్ పూర్తయిన తర్వాత సమీప డీలర్ వద్ద లేదా నిర్ణీత తేదీన సరఫరా పొందేలా చర్యలు చేపట్టారు.

**అప్‌డేట్:**

ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ఇప్పటికే కొన్ని జిల్లాల్లో అమలు చేయగా, రైతుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యూరియా పంపిణీలో అవకతవకలు, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ పూర్తిగా అరికట్టే దిశగా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి బస్తాకు ట్రాకింగ్ వ్యవస్థను అమలు చేస్తూ, ఎవరికెంత యూరియా అందిందన్నది ఆన్‌లైన్‌లోనే నమోదు చేస్తున్నారు.

**రైతులకు లాభాలు ఇవే**

డీలర్ల చుట్టూ తిరిగే అవసరం లేదు

అక్రమ ధరలు, దళారుల బెడదకు ముగింపు

సాగు కాలానికి ముందే ఎరువుల భరోసా ఎరువుల పంపిణీలో పారదర్శకత

**అధికారుల మాటలో...**

“యూరియా కొరత పేరుతో జరుగుతున్న అక్రమాలను పూర్తిగా అరికట్టడమే ఈ విధాన లక్ష్యం. రైతుకు అవసరమైనంత యూరియా మాత్రమే, సరైన సమయంలో అందేలా పర్యవేక్షణ పెంచాం” అని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

**రైతుల స్పందన**


గ్రామీణ రైతులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. “ఇంతకాలం యూరియా కోసం వృథాగా రోజులు గడిచేవి. ఇప్పుడు ఇంటి నుంచే బుక్ చేసుకోవడం వల్ల సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి” అని పలువురు రైతులు తెలిపారు.

# 'ఉద్దీపకం' అమలులో నిర్లక్ష్యం వద్దు ఐటీడీఏ పీఓ రాహుల్

- **తిమ్మిరిగూడెం జీపీఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ**
- **విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై అసంతృప్తి.**

**చర్ల డిసెంబర్ 19 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు చర్ల మండలంలోని మారుమూల దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న తిమ్మిరిగూడెం జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు ఉపాధ్యాయుని పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం కూడా చాలా తక్కువగా ఉందని, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈసారి ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్సిఆర్పి ఈ పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్ సి ఆర్ పి జయ ప్రకాష్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయుడు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానికులకు ఉపాధి, ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- సింగరేణి ఆర్జీ–3 కోల్ మైన్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ.....:
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్...



**మంథని డిసెంబర్ 19 (డిడి 9 వార్త);**
పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో మంథని జేఎన్‌టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల ప్లే గ్రౌండ్స్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రామగుండం కోల్ మైన్ (ఆర్జీ-3 ఏరియా) ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జిల్లా పరిపాలన అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి, పర్యావరణ శాఖ అధికారులు, ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ సుధాకర్ రావు, ప్రజాప్రతినిధులు, భూ నిర్వాసితులు, మహిళలు, యువకులకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,**
ఆర్జీ-3 ఏరియా పరిధిలో ప్రతిపాదిత రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టు కేవలం ఉపాధి కల్పనకే కాకుండా భూగర్భ గనుల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ పురోగతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి లభిస్తే రాబోయే 40 సంవత్సరాల పాటు రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి, సింగరేణి సంస్థ పురోగతికి కీలకంగా మారుతుందని తెలిపారు.

అయితే మైనింగ్ కార్యకలాపాల వల్ల భూమి, నీరు, గాలి కాలుష్యం పెరిగి పరిసర గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ధూళి, విష వాయువుల కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.

కావున బ్లాస్టింగ్ ప్రక్రియను ఆధునిక సాంకేతికతతో, దుమ్ము గ్రామాల వైపు వ్యాపించకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఆర్జీ-3 ఏరియా సెంటేనరి కాలనీలో సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల కోసం 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఔట్‌సోర్సింగ్, ఓబీ కాంట్రాక్టుల్లో స్థానిక భూ నిర్వాసితులు, పరిసర గ్రామాల ప్రజలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని విమర్శించారు. ఇతర రాష్ట్రాల వారిని నియమించడం నిలిపివేసి, అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చి స్థానికులకు ఉపాధి కల్పించాలని సూచించారు.

బ్లాస్టింగ్ కారణంగా భూ కంపనాలతో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలకు పగుళ్లు వస్తున్నాయని, వాటి మరమ్మత్తు బాధ్యతను సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలని స్పష్టం చేశారు.

అలాగే రామగుండం కోల్ మైన్ పరిసర గ్రామాల్లో మరుగుదొడ్లు, మురుగు కాల్వల సౌకర్యాలు తగినంత లేవని, కాబట్టి CSR, DMFT నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలి అని కోరారు.

భూ సేకరణకు చెల్లిస్తున్న నష్టపరిహారం మార్కెట్ విలువకు అనుగుణంగా లేదని, ముఖ్యంగా రాజాపూర్, బుధవారం పేట గ్రామాల భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నష్టపరిహారాన్ని పునఃపరిశీలించి పెంచాలని డిమాండ్ చేశారు.

పునరావాస కాలనీల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజ్, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా అభివృద్ధి చేయాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

చివరగా ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రాంత అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బలమైన అడుగుగా మారాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ప్రయోజనాలు పరిరక్షించే షరతులతో ఈ ప్రాజెక్టుకు తాము ఏకీభవిస్తున్నట్లు తెలిపారు.



# గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**మంథని డిసెంబర్ 19 (డిడి 9 వార్త);**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య అన్న ప్రసాదం కార్యక్రమంలో శుక్రవారం అమావాస్యలో భాగంగా 30వ మాసాన్ని పురస్కరించుకుని.

దాతలు అల్లెంకి ఆంజనేయులు ధనలక్ష్మి కుటుంబ సభ్యుల చే గౌరిశెట్టి భూమయ్య పద్మ కుటుంబ సబ్యుల కోరిక మేరకు నిర్వహించారు. గత 29 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని వ్యవస్థాపక అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ రావికంటి రాజు, ఉపాధ్యక్షులు చిట్టి మల్ల రవి,కోశాధికారి కటకం సత్యనారాయణ,జాయింట్ సెక్రటరీ నాగమల్ల శ్రీనివాస్ మరియు సభ్యులు బొల్లం ఆంజనేయులు,గౌరిశెట్టి సాయి శివ, సంతోష్, గుండ సాయి వర్మ, పైడావిజయ్ ,ముస్త్యాల ప్రదీప్, భాస్కర్ ,బొల్లం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అప్రమత్తత తో ప్రాణ నష్టాలను నివారించవచ్చు

**భూపాలపల్లి డిసెంబర్ 19 ( డిడి 9 వార్త )**
ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు.

శుక్రవారం నాడు హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్నివేళలా సిద్ధంగా ఉందని అన్నారు.

ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామని తెలిపారు. గత వర్షాకాలం జిల్లాలో కురిసిన వర్షాలకు సంభవించిన వరదలు వల్ల తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. అప్రమత్తత, ముందస్తు ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కొన్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సన్నద్ధంగా ఉంటామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈ విడియో కాన్ఫరెన్ లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ నరేష్, ఆర్డీవో రవి, ఫైర్ అధికారి శ్రీనివాస్, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.








# బి సి సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి విజ్ఞప్తి..

**మణుగూరు.డిసెంబర్ 19 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం,మణుగూరు మండలం బి సి సంక్షేమ సంఘం పురుషుల,మహిళల కమిటీలను తాత్కాలికముగా రద్దు చేసినట్టు బిసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్రా.సోమేశ్వరగౌడ్, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పామర్తి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ని రద్దు చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా తెలియచేశారు. ఎందుకనగా ప్రస్తుతం ఉన్న బిసి సంక్షేమ సంఘం ఇప్పుడు జెఎసి గా ఏర్పడింది. కనుక పాత కమిటీలను రద్దు చేస్తూ రాష్ట్ర బిసి జేఏసీ కమిటీ ఉత్తర్వులను జారీ చేసింది ఈరోజు నుండి బిసి సంక్షేమ సంఘం లో ఉన్న పురుషుల, మహిళల కమిటీలను పూర్తిగా రద్దు చేయడమైనది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అధికారులకు,అనధికారులకు బిసి సంక్షేమ సంఘం సభ్యులకు మరియు మీడియా మిత్రులకు తెలియజేయడమైనది అని వారు పేర్కొన్నారు.



## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బుధవారంపేట నూతన ప్రజాప్రతినిధులు

**మంథని డిసెంబర్ 19 (డిడి 9 వార్త);**

రామగిరి మండలం బుధవారం పేట గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కన్నూరి రవీందర్, ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయలు ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం, మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ సహకారం అందించాలని వారు మంత్రిని కోరారు. నూతన ప్రజాప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ బుధవారంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు అభినందనలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## ధర్మ ప్రచారం తో ఆధ్యాత్మిక చైతన్యం

**భూపాలపల్లి డిసెంబర్ 19 ( డిడి 9 వార్త )**

ధర్మ ప్రచారం తో ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా మొట్టమొదటిసారిగా జిల్లాకు విచ్చేసిన లక్ష్మీనరసింహ స్వామి ధర్మ ప్రచార రథానికి ఐ.డి.ఓ.సి కార్యాలయంలో స్వాగతం పలికి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి రథం మొట్ట మొదటి సారి భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయం అని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏ.వో మురళీధర్ రావు, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## ఇసుక క్వారీలలో బినామీల జోక్యం వద్దు

- **ఇసుక క్వారీలు గిరిజన మహిళలే నడపాలి**
- **గోమ్ముగూడెంలో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిన ఐటీడీఏ పీవో రాహుల్**

**చర్ల డిసెంబర్ 19 ( డిడి9 వార్త )**

గిరిజన గ్రామాలలోని ఆదివాసి గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సోసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించినందున మధ్య దళారులను ఎవరిని దరిచేరకుండా సొంతంగా గిరిజన మహిళలే ఇసుక రాంపులు నడుపుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు చర్ల మండలంలోని గొమ్ము గూడెం గ్రామంలోని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గిరిజన మహిళలు నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపును సందర్శించి ఇసుకతోడే యంత్రాన్ని ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత మరియు నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించు కోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవాలని, ఇసుక ర్యాంపులు నిర్వహించే మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం మరియు ఆర్థిక సహకారం అందిస్తామని, పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఇసుక సొసైటీ మహిళల పనితీరును చూసి మిగతా సొసైటీ మహిళలు ఇసుక ర్యాంపులు సమర్థవంతంగా నిర్వహించుకునేలా ఉండాలని, ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్,తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పట్టిష్టంగా నిర్వహించాలి

**4డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ఖరీఫ్ 202526 వానాకాలం సీజన్లో రైతుల వద్ద నుండి వరి ధాన్యం మద్దతు ధర క్రింద కొనుగోలు చేయుటకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నది. అందులో భాగంగా గత వానాకాలం 2024 25 ధాన్యం కొనుగోలు తో పోలిస్తే ఈ వానాకాలం 202526 లో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు ఈ దిగువ తెలుపనీయనది.

వానాకాలం 2024 -25 (ఖరీఫ్)
వానాకాలం 2025- 26 (ఖరీఫ్)

వరి ధాన్యం కొనుగోలు చేయుటకు మొత్తం తెరిచిన కొనుగోలు కేంద్రాలు 201 వరి ధాన్యం కొనుగోలు చేయుటకు మొత్తం తెరిచిన కొనుగోలు కేంద్రాలు 185

కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) 76440.000 కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) 150871.970

17 శాతం తెమతో కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) 67240.654
17 శాతం తెమతో కొనుగోలు కేంద్రములో వచ్చిన మొత్తం ధాన్యం (మెట్రిక్ టన్నులలో) 71158.600

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేసిన పరిమాణం (మెట్రిక్ టన్నులలో) 67152.614 కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేసిన పరిమాణం (మెట్రిక్ టన్నులలో) 71034.120

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేయని పరిమాణం (మెట్రిక్ టన్నులలో) 88.040 కొనుగోలు చేసిన మొత్తం ధాన్యంలో మిల్లులకు రవాణా చేయని పరిమాణం (మెట్రిక్ టన్నులలో) 124.480

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు మద్దతు ధర చెల్లించిన రూపాయలు (కోట్లలో) 108.03 కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు మద్దతు ధర చెల్లించిన రూపాయలు (కోట్లలో) 124.70

కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు బోనసు చెల్లించిన రూపాయలు (కోట్లలో) 9.65 కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం నకు బోనసు చెల్లించిన రూపాయలు (కోట్లలో) 1.09 కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన తార్పాలిన్ కవర్లు 1422 కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన తార్పాలిన్ కవర్లు 2087

కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన ఖాళీ బస్తాలు 2653920 కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిన ఖాళీ బస్తాలు 3186398

అందుబాటులో ఉన్న తార్పాలిన్ కవర్లు 2278 అందుబాటులో ఉన్న తార్పాలిన్ కవర్లు 1613

అందుబాటులో ఉన్న ఖాళీ బస్తాలు 798978 అందుబాటులో ఉన్న ఖాళీ బస్తాలు 663689

ఆదేవిదంగా! జిల్లా యంత్రాంగం ఈ వానాకాలం 202526 సీజన్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్య తీసుకొనుటకు నిశ్చయించినది. అదేవిదంగా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లాలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కేంద్రం టోల్ ఫ్రీ నెం. 9347416178 అదేవిదంగా పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం,హైదరాబాద్ టోల్ ఫ్రీ నెం. 18004250033/1967 నకు ఫిర్యాదు చేయగలరు.

# 23 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో వెన్కేపల్లి సర్పంచ్‌గా మునిపాల సునీత రవి విజయం

- **త్రిముఖ పోటీలో ఇద్దరు బలమైన ప్రత్యర్థులపై ఘన విజయం**
- **కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజల దీవెనలతో గెలుపు**
- **ఈ విజయం ప్రజలదే" – నూతన సర్పంచ్ మునిపాల సునీత రవి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 19 (డిడి9 వార్త):**

సైదాపూర్ మండలం వెన్కేపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన మునిపాల సునీత రవి 23 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొనగా, సునీత రవికి 571 ఓట్లు రాగా, ఆమె ప్రత్యర్థి మేకల మమత రాజుకు 548 ఓట్లు, మూడో అభ్యర్థి కొత్త మధుర మధుసూదన్ రెడ్డికి 408 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో సునీత రవి మమత రాజుపై 23 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మునిపాల రవి గతంలో ఐదు సంవత్సరాలు వెన్కేపల్లి గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. గ్రామంలోని అన్ని వర్గాల కుటుంబాలకు ఆపద సమయంలో ముందుండి సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం సింగిల్ విండో డైరెక్టర్‌గా వ్యవసాయ సంబంధిత రుణాలు ఇప్పిస్తూ రైతులకు నిరంతర సహాయం అందిస్తున్నారు.

గెలుపు అనంతరం నూతన సర్పంచ్ మునిపాల సునీత రవి మాట్లాడుతూ...



“ఈ విజయం నాదికాదు, గ్రామ ప్రజలదే. ఈ గెలుపు మా బాధ్యతలను మరింత పెంచింది. ఐదు సంవత్సరాల పదవీకాలమే కాదు, 100 సంవత్సరాల జీవితకాలం గ్రామ ప్రజలకు సేవ చేస్తాం” అని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా పని చేస్తూ, గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకెళ్తానని తెలిపారు. గ్రామస్తులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

తమ గెలుపుకు సహకరించిన గ్రామ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. మాకు ఇప్పుడు మా మనిషి... ప్రజల మనిషి దొరికాడు” అంటూ గ్రామస్తులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు.

# భద్రాచలంలో ఉమ్మడి జిల్లా స్థాయి అవుట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నీ

- **ఈ నెల 23, 24 తేదీలలో పోటీలు**
- **ఆసక్తి ఉన్న క్రీడాకారులు నమోదు చేసుకోవాలి - ఐటీడీఏ పీవో రాహుల్**

**భద్రాచలం డిసెంబర్ 19 డిడి9 వార్త**

ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని బ్యాట్మెంటన్ క్రీడాకారులతో అవుట్ డోర్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లను ఈనెల 23, 24వ తేదీలలో రాత్రి 7:00 కు ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం నందు ప్రారంభించి, నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ క్రీడలలో పాల్గొనే బ్యాట్మెంటన్ క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని, ఎంట్రీ ఫీజు కట్టిన వారు తమ పేరుతో పాటు, తమతో పాల్గొనే పార్ట్నర్ పేరు తెలిపి, ముందు తెలిపిన పార్ట్నర్ తో మాత్రమే ఈ క్రీడలలో పాల్గొనాలని ఆయన అన్నారు. బ్యాట్మెంటన్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.8,000/,రెండవ



బహుమతి 6,000/, మూడవ బహుమతి 4,000/, చతుర్ధ బహుమతి 2,000/ రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ బ్యాట్మెంటన్ క్రీడలు అవుట్డోర్ క్రీడాకారులు మాత్రమే పాల్గొనాలని, ఇండోర్ క్రీడ కారులకు పాల్గొనే అవకాశం లేదని ఆయన అన్నారు.

ఆసక్తిగల బ్యాట్మెంటన్ క్రీడాకారులు తమ ఎంట్రీ ఫీజు ఈనెల 22వ తేదీ రాత్రి 10 గంటల వరకు 9948839775, 9676391061 ఫోన్ నెంబర్లకు ఫోన్ పే ద్వారా 500 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలుపుతూ, ఇతర వివరములకు పై నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

- **అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకారం కావాలి.....**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష...**




**మంథని డిసెంబర్ 19 (డిడి 9 వార్త);**

రామగుండం కోల్ మైన్ పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం శుక్రవారం జెఎన్టిహెచ్ (మంథని) కళాశాల క్రీడా ప్రాంగణం లో నిర్వహించడం జరిగింది. కార్యమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, IAS పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి భిక్షపతి అధ్యక్షత వహించారు. మంథని ఆర్.డి.ఓ సురేశ్ పాల్గొన్నారు. ప్రారంభంలో ప్రాజెక్ట్ వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తెలియజేశారు. వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఎన్.జి.ఓ.లు, పర్యావరణ ప్రేమికులు తెలిపిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగింది. చివరిగా రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రతిపాదనలకు తగిన చర్యలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం విజయవంతం కావడానికి సహాయ, సహకారాలు అందించిన రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి, జిల్లా కలెక్టర్ గారికి, పోలీస్ శాఖ వారికి, రెవెన్యూ శాఖ వారికి, సమీప గ్రామాల సర్పంచ్ లకు, ప్రజా ప్రతినిధులకు, కార్మిక సంఘాల నాయకులకు, పరిసర ప్రాంతాల ప్రజలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం 1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, రామగుండం2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఎన్విరాన్మెంట్ జనరల్ మేనేజర్ బి.సైదులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, బి.జనక్ ప్రసాద్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, తోపాటు ఇతర కార్పోరేట్ పర్యావరణ అధికారులు, అధికారులు, సమీప గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, పాల్గొన్నారు.

### ట్రైన్ వెనకనుండి డికోన టంతో కింద పడి ప్రమాదవశాత్తు

# మృతి చెందిన ఆడెపు వెంకటేష్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 19, (డి డి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం లోని ఆడెపు వెంకటేష్ అతని వయసు సుమారు 50 సంవత్సరాలు, అతని భార్య విమల,అతనికి ఇద్దరు కుమార్తెలు వివాహం కాగా వారి అత్తగారింటి వద్ద ఉంటున్నారు.అతను తన సొంత పనుల నిమిత్తం మంచిర్యాలకు వెళ్లి తన స్వగ్రాహం పెద్దంపేటకు వచ్చే క్రమంలో పెద్దంపేట స్టేషన్లో దిగే సమయంలో ట్రైను వెనక నుండి వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించి



నట్టు వారి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు.దీనికి సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.



# దేవాలయానికి గంట బహుకరణ

**గణపురం డిసెంబర్ 19 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా గణపురంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం దేవాలయానికి ములుగు వెంకటాపూర్ కు చెందిన తౌటు రెడ్డి స్వర్ణలత భాస్కర్ రెడ్డి దంపతులు గంటను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు దేవాలయానికి గంటను బహూకరించిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వాజేడు, డిసెంబర్ 19 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన కలుగురి సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని పేరూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

పేరూరు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నల్లగా రమేష్ దహన సంస్కారాల నిమిత్తం రూ.5,000లను మృతుడి కుటుంబానికి అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ తల్లడి శ్రీకాంత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు కోరం పగిడయ్య, అరికెళ్ల వేణు, ఆత్మకూరి ప్రవీణ్ కుమార్, పెండకట్ల ఇంద్ర, తుమ్మ ధనమ్మ, తిప్పనపల్లి రాజు, అరికెళ్ల రఘుపతి, జయరాజు, యువ నాయకుడు తిప్పనపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.





## జామా మసీదులో సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, వార్డ్ సభ్యులను సన్మానించిన జామా మసీద్ ముస్లింసభ్యులు

**(డిడి 9 వార్త), పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 19**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని జామా మసీద్ ముస్లిం సోదరులు నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, వార్డు సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జామ మసీదు సోదరులు వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి మా గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు గెలవడం చాలా ఆనందకరమని అలాగే నూతనంగా ఎన్నికైనటువంటి వారు మా గ్రామ పంచాయతీ ప్రజల సమస్యలు, మా జామ మసీదుకు మా ముస్లిం సోదరులకు సోదరిమణులకు ఏ సమస్య ఉన్న మీరు సమస్యను పరిష్కారం చేయాలని పరిష్కరిస్తారని, ఆశిస్తున్నా మని వారికి తెలియపరుస్తూ నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, వార్డు సభ్యుడు మాడ అనిల్ రెడ్డి,కోలా సంతోష్ ను శాల్వలతో,పూవుల మాలతో సన్మానించడం జరిగిందని జామా మసీద్ ముస్లిం సభ్యులు తెలిపారు. అనంతరం నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైనటువంటి ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ ఎప్పటికీ మన గ్రామ సమస్యలు ఏమున్నా వెంటనే సమస్యను పరిష్కారం చేస్తానని, మీ మైనార్టీ సోదరి, సోదరీమణులకు జామా మసీదుకు ఏ సమస్య ఉన్న మీ వెంటే ఉంటూ మీ సమస్యను తప్పకుండా పరిష్కారం చేస్తానని సర్పంచ్ ఆంగోతు రవి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జామా మసీద్ ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయతీ వర్కర్ రాజ్ కుమార్ నీ పరామర్శించిన లింగాల కమల్ రాజు

**చింతకాని,డిసెంబర్ 19,(డీడీ 9వార్త):**

మండల పరిధిలోని నాగులంచ గ్రామానికి

చెందిన మంద రాజ్ కుమార్ పంచాయతీ వర్కర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు,పురుగు మందు తాగి వైద్యం తీసుకుంటున్న రాజ్ కుమార్ను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య,వంకాయలపాటి సత్యనారాయణ,సామినేని బాబురావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,కొల్లి బాబు,

తోటకూరి చిన్న,నెల్లూరి రమేష్,అంబటి సత్యనారాయణ,ముప్పిడి వెంకటేశ్వర్లు,మంద రమేష్,మంద సైదులు,అన్న పోగు తిరుపతిరావు, షేక్ ఖాసిం తదితరులు ఉన్నారు.



## మణుగూరులో పెండింగ్ సమస్యలపై ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం...

**పినపాక, డిసెంబర్ 19 (డి డి 9 వార్త)**

మణుగూరు మరియు పరిసర గిరిజన గ్రామాల్లో ఏళ్లుగా పరిష్కారం కాని పౌర, ఉపాధి, ఆరోగ్యం, విద్య సంబంధిత సమస్యలపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం మణుగూరు-ఇల్లందు గెస్ట్ హౌజ్‌లో జరిగింది.



వినతిపత్రంలో మణుగూరు మున్సిపాలిటీని మళ్లీ మెజర్ గ్రామ పంచాయితీగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత చిన రాయిగూడెం, కమలాపురం, అన్నారం, రాజుపేట వంటి గిరిజన గ్రామాలకు 100 రోజుల ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్)తో పాటు గ్రామ పంచాయితీ సంక్షేమ పథకాలు అందడం లేదని పేర్కొన్నారు. గత సుమారు 20 ఏళ్లుగా మణుగూరులో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య హక్కులు దెబ్బతిని పరిపాలనా నిర్లక్ష్యం నెలకొందని తెలిపారు. అలాగే కాళీమాత ఏరియా-గాంధీనగర్ ప్రాంతంలో సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల తీవ్ర దుమ్ము, ధూళి కాలుష్యం ఏర్పడి ప్రజలు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతూ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని ప్రమాదకర జోన్‌గా ప్రకటించి, 2016లో పునరావాసం సూచించినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా మణుగూరులో మంజూరైన జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను అడవి ప్రాంతానికి తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎస్సీసీఎల్, బీటీపీఎస్ వంటి పరిశ్రమల కారణంగా ప్రాక్టికల్ శిక్షణకు మణుగూరే అనుకూలమని, కళాశాల ఇక్కడే కొనసాగాలని కోరారు. కళాశాల కోసం బీటీపీఎస్ మంజూరు చేసిన రూ.1.30 కోట్ల సీఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కర్నె రవి, మణుగూరు మున్సిపాలిటీని మెజర్ గ్రామ పంచాయితీగా మార్చడం, గిరిజన గ్రామాలకు ఉపాధి హామీ పథకాలు పునరుద్ధరించడం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం, గాంధీనగర్ కాలుష్య బాధితులకు న్యాయం చేసి పునరావాసం కల్పించడం, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను మణుగూరులోనే కొనసాగించడం వంటి అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కవితను విజ్ఞప్తి చేశారు...

# ఆత్మీయ సమ్మేళన ఆహ్వానం

- **BRS పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు**

**కరకగూడెం డిసెంబర్ 20 డి డి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలంలో 11 డిసెంబర్ 2025 నా జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో కరకగూడెం మండలంలోని 16 పంచాయతీలలో గెలుపొందిన మరియు ఓడిన సర్పంచ్, వార్డు సభ్యులను BRS పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య గారు ఆహ్వానించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాBRS అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారు హాజరు కానున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను మరియు ఓడిన సర్పంచ్ అభ్యర్థులను వార్డు సభ్యులను గౌరవప్రదంగా మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు గారి చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల ముఖ్య పార్టీ నాయకులు, మాజీ ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులు తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు







## జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తో మర్యాద పూర్వక భేటీ..

- **భేటీ లో పాల్గొన్న "కన్స్యూమర్ రైట్స్"భద్రాద్రి జిల్లా చైర్మన్, డిప్యూటీ చైర్మన్ లు**

**మణుగూరు, డిసెంబర్ 19 ( డి డి 9 వార్త )**

రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను కన్జ్యూమర్ రైట్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సారిక లింగయ్య, డిప్యూటీ చైర్మన్ చెట్టిపల్లి. దామోదర్‌తో పాటు జిల్లా స్థాయి సభ్యులు అందరూ కలిసి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవితకు శాలువాతో ఘనంగా సత్కారం నిర్వహించారు.

ఈ భేటీలో వినియోగదారుల హక్కులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, నాణ్యత లేని సరుకులు, మోసపూరిత వ్యాపార విధానాలపై సభ్యులు ఆమెకు వివరించారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారులు అవగాహన లోపం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.

దీనికి స్పందించిన రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ హక్కులపై చైతన్యం కలిగి ఉండాలంటే ఇలాంటి సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కన్జ్యూమర్ రైట్స్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అవసరమైన స్థాయిలో తన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి కన్జ్యూమర్ రైట్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై ఎన్‌డిఎంఏ వీడియో కాన్ఫరెన్స్: పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో:**



వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ లతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్‌డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వరదలు సంభవించినప్పుడు జిల్లాలో ముందస్తు మరియు తక్షణ చర్యలు, వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి పటిష్టమైన ప్రణాళిక చర్యలని చేపట్టాలని అన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎస్పీ తిరుపతి రావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి, ఆర్.అండ్ బి ఈ ఈ భీములా నాయక్, సిపిఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- **జాతీయ స్థాయిలో ములుగు జిల్లా విద్యార్థులు రాణించాలి**
- **జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) శ్రీ సంపత్ రావు**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పాఠశాల విద్యాశాఖ, ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సిద్ధార్థ రెడ్డి గారి ఆధ్వర్యంలో, పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, బందారుపల్లి ప్రాంగణంలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని మరియు ఇన్స్పైర్ - మానక్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) శ్రీ సంపత్ రావు గారు వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం, గ్రామీణ నేపథ్యం, గిరిజన ప్రాంతం అనే పరిమితులు అడ్డు కాకూడదని, గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లా నుండి ఆధునిక వైజ్ఞానిక ఆలోచనలు, సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథంతో కూడిన వినూత్న ప్రదర్శనలు వెలువడాలి అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ములుగు జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయిలోనూ రాణించి జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ, జిల్లా ఏర్పాటైనప్పటి నుండి ప్రతి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్పైర్-మానక్ కార్యక్రమాలలో ములుగు జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ ఉత్సాహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థుల సమన్వయంతో భవిష్యత్తులోనూ ప్రతి సైన్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణకు సహకరించిన అధికారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో (రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రాజెక్టు) ఆధ్వర్యంలో

"వికసిత మరియు ఆత్మనిర్భర భారత్ కొరకు స్టెమ్ అనే ప్రధాన అంశం కింద ఈ క్రింది ఉప అంశాలపై జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి:

1. సుస్థిరమైన వ్యవసాయం
2. వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు
3. హరిత శక్తి (గ్రీన్ ఎనర్జీ)
4. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు
5. వినోదాత్మక గణిత నమూనాల తయారీ
6. ఆరోగ్యం మరియు పరిశుభ్రత
7. జల సంరక్షణ మరియు నిర్వహణ

ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీ అప్పని జయదేవ్ గారితో పాటు,

డిసిఈబి కార్యదర్శి శ్రీ సూర్యనారాయణ, ఏసీజీఈ శ్రీ వినోద్ కుమార్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, బుర్ర రజిత, సైకం శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు దివాకర్, గడ్డి శ్రీనివాస్, కొయ్యడ మల్లయ్య, ఉపాధ్యాయులు డాక్టర్ కందాల రామయ్య, డాక్టర్ సముద్రాల శ్రీనివాస చారి, బాలాజీ రవి, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, సోమారెడ్డి, లక్ష్మారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్, తిరుపతయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు యాకుబ్ రెడ్డి, శ్రీరంగం, సతీష్ కుమార్, వాసుదేవ రెడ్డి, సమ్మయ్య, ఆదిరెడ్డి, సర్వర్ అహ్మద్, బాబురావు, అలాగే జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# వార్డు సభ్యురాలికి సన్మానం

**కాళేశ్వరం డిసెంబర్ 19 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వరం గ్రామ పంచాయతీ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 8వ వార్డు సభ్యురాలు పెద్ది లక్ష్మి సడవలి ని మహాదేవపురం బిఆరెస్ నాయకులు శుక్రవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో నాయకులు శీలం లక్ష్మణ్, పోత మొగిలి, చకినారపు మహేష్‌లు ఉన్నారు.



# తెలంగాణ పై చలి పంజా..

- **దేశ వ్యాప్తంగా పొగమంచు తో జనజీవనానికి అంతరాయం..**
- **గత పదేళ్ల రికార్డు బద్దలు, పలు ప్రాంతాల్లో సివియర్ కోల్డ్ వేవ్**

**మణుగూరు.డిసెంబర్ 19 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో చలి తీవ్రత రోజు, రోజుకు ఎక్కువౌతుంది.సాయంత్రం 5 గంటల నుండే చలి ప్రభావం మొదలవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా కూడా చలిపులి వణికిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోవడంతో ప్రజలు గజ గజ లాడుతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గత పది,పదిహేను రోజులుగా ఉత్తరాది జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం గమనార్హం.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా పొగమంచు ప్రభావం తీవ్రంగా ఉంది.తెల్లవారుజాము నుండీ ఉదయం 10 గంటల వరకు పొగమంచు కమ్మేయడంతో పలు ప్రాంతాల్లో జనజీవనం స్తంభిస్తోంది. తెలంగాణ లో గత పదేళ్లలో ఎప్పుడూ లేనంత విధంగా చలి తీవ్రత కొనసాగుతోంది.వరుసగా పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు,వృద్ధులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు పలు రకాల ఆరోగ్యసమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని,ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు.



# కుట్రదారులకు గుణపాఠం తప్పదు



**మహాదేవపూర్**
**డిసెంబర్ 19 ( డిడి 9 వార్త )**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒక బహుజన ఆడి బిడ్డనైన నన్ను ముఖాముకి ఎదురుకునే దమ్ము లేని నాయకులు తమ కుటిల బుద్ధితో కుట్రలు కుతంత్రాలు చేశారని, కుట్రదారులకు బహుజనుల చేతిలో గుణపాఠం తప్పదని మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థి, బిఆరెస్ నాయకురాలు కేదారి గీత శుక్రవారం నాడు ఒక ప్రకటనలో ఆరోపించారు. గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల లో నన్ను ఆదరించిన ఓటరు మహాశయులకు వినమ్ర పూర్వక పాదాభివందనాలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సహజసిద్ధమైనవని, ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నానని అన్నారు. , కానీ ఒక బిసి బిడ్డపై గెలుపు కోసం అగ్రకుల పాలకులు, ప్రత్యర్థులు పన్నిన కుట్రలు కుతంత్రాలు ప్రజలకు తెలవాలనేది నా ఉద్దేశం అని ఆమె అన్నారు. . ఒక బహుజన ఆడ బిడ్డను ప్రజాస్వామ్యయుతంగా గెలువలేని అధికార పార్టీ అగ్ర నాయకుడు తన వంది మాగదుల చేత చేయించిన కుట్రలను అమాయకమైన నా బహుజన జాతి బిడ్డలు పసికట్టలేక వారి ఉచ్చులో పడ్డారని ఆమె అన్నారు. పార్టీ తరుపున ఒక అభ్యర్థిని, పక్క పార్టీ ఓట్లను చీల్చడానికి మరో అభ్యర్థిని నిలబెట్టి పన్నిన కుట్ర ఒక అభ్యర్థి భర్త విడుదల చేసిన వీడియోతో తేటతెల్లం అయిందన్నారు. . అధికార పార్టీ నాయకులు ఒక మహిళను నేరుగా ఎదురుకునే దమ్ము లేక కుట్ర రాజకీయాలకు పాల్పడినా నాకు అండగా నిలిచిన మహాదేవ్ పూర్ ప్రజలకు ధన్యవాదాలని.

అగ్రకుల నాయకుల కుట్రలు కుతంత్రాలు ఎంతోకాలం సాగవని, పోరాట పటిమను నర నరాన పట్టించుకున్న నా బహుజన సమాజం చేతిలో మీకు మీ తొత్తులకు గుణపాఠం తప్పదని ఆ రోజులు దగ్గర లోనే ఉన్నాయని ఆమె మండి పడ్డారు. , ప్రజా తీర్పును శిరసా వహిస్తానని, ఆదరించిన ఓటరు దేవుళ్ళకు ఆమె పాదాభివందనాలు తెలిపారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ లను సత్కరించిన తుమ్మల

**చర్ల, డిసెంబర్ 19 (డిడి 9 వార్త)**

చర్ల మండలంలోని పంచాయితీల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చర్ల మండలం లో నూతనంగా ఎన్నికైన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ఉంజుపల్లి సర్పంచ్ కాక సావిత్రి, ఉపసర్పంచ్ పగిడయ్యలను గండుగులపల్లి లోని మంత్రి స్వగృహం లో శాలవాతో సత్కరించారు. ఈ సందర్బంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజల పట్ల భాద్యతతో వ్యవహరిస్తూ పంచాయతీలను సమగ్ర అభివృద్ధిచేయాలని ఆయన కోరారు. పంచాయతీ నిధులను పంచాయతీలలోని గ్రామాల అభివృద్ధికి సద్వినియోగం చేయాలని అన్నారు. చర్ల మండలాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చర్ల పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, చీమకుర్తి సాయి చరణ్, కె.మురళీధర్ నాయుడు, బోర పెద్దిరాజు,వల్లి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ కాక ధర్మయ్య, తరుణ్ పాల్గొన్నారు.











# మాకు పునరావాసం కల్పించండి సారూ..

- **బాధిత కుటుంబాల ఆందోళన**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు వినతి పత్రం అందజేత**

**మణుగూరు.డిసెంబర్ 19**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని పెద్దపల్లి గ్రామానికి చెందిన దాదాపు 79 కుటుంబాలు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) గనుల విస్తరణ పేరుతో 2018 లో తమ భూములు, ఇళ్లు,జీవనాధారాలను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

శుక్రవారం రోజున "జాగృతి జనంబాట"కార్యక్రమంలో భాగంగా మణుగూరు కు విచ్చేసిన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్ ఎల్ సి శ్రీమతి కల్వకుంట్ల కవితకు పెద్దపల్లి గ్రామప్రజలు సామాజిక కార్యకర్త కర్నె రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

భూములు స్వాధీనం చేసుకునే సమయంలో భూసేకరణ చట్టం 2013(RFCTLARRAct) ప్రకారం నోటిఫికేషన్లు, గ్రామ సభలు,పునరావాస చర్యలు ఏవీ చేపట్టలేదని బాధితులు తెలిపారు. ప్రతి కుటుంబానికి కేవలం 167 500/ ఎక్స్ గ్రేషియా చెల్లించి ఇండ్లకు,పంటభూములకు,జీవనాధారలకు ఎలాంటి న్యాయ సమ్మత పరిహారం ఇవ్వలేదని వారు ఆరోపించారు.గతంలో రెవెన్యూ గ్రామంగా గుర్తింపు పొందిన పెద్దపల్లిలో త్రాగునీరు,పాఠశాల,ఆరోగ్యకేంద్రం,రహదారులు, రేషన్ వ్యవస్థ ఉండేదని, ప్రస్తుతం అటవీ ప్రాంతంలో తాత్కాలిక షెడ్లలో జీవనం సాగిస్తూ త్రాగునీరు,విద్యుత్, విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలకు దూరం అయ్యామని వారు తెలిపారు.

అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం తమకు ఉన్న హక్కులను కూడా అటవీ అధికారులు నిరాకరిస్తూ అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధిస్తున్నారని, దీంతో జీవనాధారం లేక ఆకలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు వినతిపత్రం సమర్పించి ..

సింగరేణి భూసేకరణ పై సమగ్ర విచారణ,

పునరావాస, పునర్ వ్యవస్థాపన హక్కుల అమలు,తక్షణమే త్రాగునీరు, విద్యుత్,రహదారులుపాఠశాల, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన పై పోరాటానికి సిద్ధమౌతామని తెలిపారు.

# సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆర్.జి–1 ఏరియాలో సమీక్షా సమావేశం

- **23 డిసెంబర్ న ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు**
- **శాఖల వారీగా కేటాయించిన పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం**

**పెద్దపల్లి బ్యూరో,**
**డిసెంబర్ 19 (డిడి9 వార్త):**



ఈ నెలలో నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు ఆర్.జి-1 జి.యం కార్యాలయం సేమినార్ హాల్ నందు సింగరేణి యాజమాన్య ఆదేశాల సారంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్.జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ హాజరై అధికారులతో వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జి.యం లలిత్ కుమార్ మాట్లాడుతూ... తేదీ 23 122025 న రామగుండం ఏరియా-1 జి.యం కార్యాలయంలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శాఖల వారిగా కేటాయించిన పనులను అధికారులు సమన్వయంతో నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సింగరేణి గృహాల ఎంపిక, వెల్ బేబీ షో, క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానంతో పాటు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్.ఓ టు జి.యం కే. చంద్రశేఖర్, ఏజెంట్లు జిడీకే-11 చిలుక శ్రీనివాస్, వై.ఎల్ రమేష్, ప్రాజెక్ట్ అధికారి డి. రమేష్, ఎజి.యం (ఈఈ) ఆంజనేయులు, డిజి.యం వర ప్రసాద్, జితేందర్ సింగ్, ఎస్.సి.యం.ఓ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు వేణు, అశోక్ రావు, ఎజి.యం రామ్మోహన్ రావు, డిజి.యం (ఫారెస్ట్) కర్ణ, డివై.పి.యం వేణు, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధి డి. శ్రావణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభు దీవెనలు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఉండాలి

- **ఆశిష్ చారిటబుల్ రిలీజియస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో**
- **సర్పంచ్ భానోత్ కొండా-జ్యోతి**

**బోనకల్,డిసెంబర్ 19,(డీడీ 9వార్త):**

ఆశిష్ చారిటబుల్ రిలీజియస్ ట్రస్ట్ ,మండల పాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్య క్రిస్మస్ ఆరాధన వేడుకల్లో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉపసర్పంచ్ బానోత్ కొండ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు,ఈ సంధర్బంగా జ్యోతి కొండా మాట్లాడుతు క్రైస్తవ మత పెద్దలకు, విశ్వాసులకు,సోదరి ,సోదరీమణులకు ముందుగా క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, యేసు ప్రభు దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని గ్రామ అభివృద్ధికి సేవ చేసే గౌరవప్రదమైన పదవిని పవిత్రమైన ప్రార్ధనలతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు

- జి.యం కాలనీ గ్రౌండ్‌లో ఆటల సందడి
- పోటీలను ప్రారంభించిన ఆర్.జి.1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి



**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 19 (డిడి9 వార్త):**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ రోజు స్థానిక జి.యం కాలనీ గ్రౌండ్ నందు మహిళలకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.జి.1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మరియు సేవా సమితి సెక్రటరి బీనసింగ్ హాజరై పచ్చ జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలు, యువతుల కోసం రన్నింగ్ రేస్, బాంబ్ ఇన్ ది సిటీ, బెలూన్ ఊదడం, పిరమిడ్, బాల్ త్రో, లెమన్ స్పూన్ రన్ తదితర క్రీడా పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. గెలుపోటములు ముఖ్యముకాదని, మహిళలను ప్రోత్సహించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి తేదీ 23122025 న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ హనుమంతరావు, సేవా సమితి జాయింట్ సెక్రటరి రజిత, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సామల సత్యనారాయణ, సేవా సమితి కోఆర్డినేటర్ మేడి తిరుపతితో పాటు సేవా సమితి సభ్యులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గంజాయి–బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలి

- మత్తు మాయలో యువత నేరాల బాట – ప్రజల ప్రాణాలకు ముప్పు
- పోలీసులు, ఎక్సైజ్ కఠిన చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్




**భద్రాచలం, డిసెంబర్ 19 (డిడి9 వార్త)**
భద్రాచలం పట్టణం మత్తు పదార్థాల కబంధ హస్తాల్లో చిక్కుకుంటోందని, గంజాయి అమ్మకాలు-సేవనంతో పాటు అక్రమ బెల్ట్ షాపుల వల్ల యువత నేరాల బాట పడుతోందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. పట్టణంలో గంజాయి, మద్యం మత్తు కారణంగా హత్యలు పెరుగుతున్నాయని, ప్రజలు భయాందోళనతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏఐవైఎఫ్ నేతలు హెచ్చరించారు.

శుక్రవారం భద్రాచలం పట్టణంలోని సీపీఐ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది సాధనపల్లి సతీష్ మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పట్టణ శివారు కాలనీల్లో గంజాయి మత్తుకు బానిసైన యువకుల గుంపులు విపరీతంగా పెరుగుతున్నాయని, అదే సమయంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు యువతను మత్తులో ముంచుతున్నాయని తెలిపారు.

మద్యం, గంజాయి సేవించిన వ్యక్తులు ఎప్పుడు ఎక్కడ ప్రజలపై విరుచుకుపడతారో తెలియని పరిస్థితి నెలకొందని, దీంతో భద్రాచలం ప్రజలు బిక్కుబిక్కుమంటూ రోడ్లపైకి రావాల్సి వస్తోందని అన్నారు. ఇటీవల కాలంలో పట్టణంలో చోటుచేసుకున్న హత్యలు ప్రజల మనసుల్లో భయాన్ని నాటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టణ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి శివారు కాలనీల్లో గంజాయి మత్తుకు బానిసైన యువకులను గుర్తించి వారికి, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హత్యల వంటి ఘోర నేరాలకు పాల్పడిన వారికి త్వరితగతిన శిక్ష పడేలా జిల్లా స్థాయిలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు.

నిరుద్యోగ యువతను గుర్తించి చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా కాపాడేందుకు అధికారులు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. పట్టణంలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు, ఎక్సైజ్ శాఖ వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ స్పష్టం చేసింది.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కొక్కిరేణి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారపొంగు రమేష్, పట్టణ నాయకులు పసుపులేటి సాయి, ఏఐవైఎఫ్ నాయకులు చీదరగడ్డ శేఖర్, క్రాంతి కుమార్, అభి, మహేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ కు సన్మానం..

- గ్రామానికి మంచి పాలన అందించాలి.
- అభివృద్ధిలోకి తేవాలి.



**డిసెంబర్ 19 డిడి 9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికల్లో ఉపసర్పంచిగా ఎన్నికైనటువంటి షేక్ షరీఫుద్దీన్ (సన్నీ) ను సన్మానించిన ముస్లిం పెద్దలు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ.. ముస్లిం సమాజానికి మంచి పేరు తేవాలని, గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ సమస్యలు పరిష్కారానికి ముందుండి నడిపించాలని ఉప సర్పంచ్ ను కోరడం జరిగింది. తన శక్తి వంచన లేకుండా వెంకటాపురం మండల పంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని షేక్ షరీఫుద్దీన్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్ వలి హైదర్, షేక్ అమీర్, సయ్యద్ బాబు, షేక్ అఫీజుద్దీన్, షేక్ తాజుద్దీన్, సయ్యద్ భాష అధిక సంఖ్యలో ముస్లిం సభ్యులు పాల్గొన్నారు.



# కెమిస్ట్ మహిళల సేవాభావం

- శిశు మందిర్ విద్యార్థులకు 140 రగ్గుల పంపిణీ

**భద్రాచలం, డిసెంబర్ 19 (డిడి9వార్త)**
కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం మహిళా సభ్యులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. మహిళా సభ్యులు నిర్వహించుకునే కిట్టీ పార్టీ ద్వారా సేకరించిన నిధులతో రూ.15 వేల విలువైన 140 రగ్గులను సరస్వతి శిశు మందిర్ అవాస విద్యాలయంలోని విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చిన్నారులకు అవసరమైన సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని కెమిస్ట్ మహిళలు తెలిపారు. గతంలోనూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం, హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వారు గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, అధ్యాపకురాలు గీతా మేడమ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సోమశేఖర్ పరిమి, అధ్యాపక సిబ్బంది, కెమిస్ట్ మహిళా సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకై గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**- కల్వకుంట్ల కవిత**

**డి డి 9వార్త భద్రాచలం**
భద్రాచలం పట్టణంలో గత పద్నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా పర్యావరణ హితం కోసం మొక్కలు నాటి, వాటిని వృక్షాలుగా మారుస్తున్న గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని, ప్రతీ ఒక్కరు తమ వంతు భాధ్యతగా మొక్కలు నాటాలని, నిజామాబాద్ మాజీ ఎం. పి., తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ రోజు పట్టణం లోని శాంతి నగర్ లో గల తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు నివాసం ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, విశ్రాంత డిగ్రీ కళాశాల ఆచార్యులు తిప్పన సిద్ధులు, వి. కృష్ణ, టి. హిమబిందు, కన్హయ్య లాల్, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు రాంజీ, పృథ్వీ, రమ్య, నవీన్, సుమ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం..

- **18 నుండి 31వ తారీకు వరకు సర్వే.**

**డిసెంబర్ 19 డిడి9 వెంకటాపురం.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాలతో ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఈనెల 18వ తారీకు నుండి 30 వ తారీకు వరకు గ్రామాలలో జాతీయ లెప్రసి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

**వ్యాధి లక్షణాలు.**

శరీరంపై కాలిపోయిన ఎర్ర రంగు గల స్పర్శ లేని మచ్చలు, ముఖంపై రాసినట్లు మెరుస్తూ ఉండడం, గోధుమ రంగు మచ్చలు ఉన్నట్లయితే కుష్టు వ్యాధి లక్షణాలుగా గుర్తించబడతాయని, అది వంశపార్యం కాదని చికిత్స చేయించుకుంటే అంగవైకల్యం రాకుండా నిరోధించవచ్చని సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ మరియు ఏఎన్ఎంలు పాల్గొనడం జరిగింది.

## వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేస్ నమోదు..

**డిసెంబర్ 19 డిడి 9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండలం నేలవారి పేట గ్రామానికి చెందిన యనమల్ల జైపాల్, s/o జయరాజ్ బిఎస్సి ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. గురువారం రాత్రి 10.30 గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి దానవాయి పేట గ్రామ శివారులో గోదావరి నది ఒడ్డుకు పార్టీ చేసుకోవడానికి వెళ్లి.. అక్కడ అతనొక్కడే ఫోన్ మాట్లాడుకుంటూ ఇసుకలో నడుచుకుంటూ గోదావరి వైపు వెళ్లడం జరిగిందని, చీకటిలో దారి తెలియడం లేదని తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వాట్సాప్ లొకేషన్ పంపించినప్పటికీ ఆచూకీ లభించలేదని కుటుంబ సభ్యులు గ్రామస్తులు.. గోదావరి ఇసుక తిన్నల ప్రాంతంలో వెతికిన ఫలితం లేకపోయిందని తెలియజేశారు. దీంతో తండ్రి జయరాజ్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెంకటాపురం సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు తెలియజేయడం జరిగింది.

## ఫ్రైడే... డ్రైడే..

- **శీతాకాలం వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి.**

**డిసెంబర్ 19 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం ఏదిరా ప్రాథమిక సబ్ సెంటర్ పరిధిలోగల గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారానికి రెండు రోజులు శుక్రవారం మరియు మంగళవారం గ్రామాలలో గ్రామస్తులు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, నీటి డ్రమ్ములపై మూతలు ఉండాలని, నిలువ నీటిని పారబోయడం చేయాలని, కాలువలు పారే విధంగా చూసుకోవాలని, శీతాకాలం వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఒంటినిండా కప్పబడే దుస్తులు ధరించాలని.. వేడి పదార్థాలు ఆహారంగా తీసుకోవాలని, కాచిచల్లార్చిన గోరువెచ్చని నీటిని తాగాలని తద్వారా రోగాల బారిన పడకుండా ప్రజలు తమ ఆరోగ్యాలు కాపాడుకోవచ్చని వైద్య సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ ఏకమ్మ, హెచ్ ,ఓ కోటిరెడ్డి, ఏఎన్ఎం మరియు హెల్త్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- **సిపిఎం ఆధ్వర్యంలో ప్రతుల దగ్ధం..**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**

**గోవిందరావుపేట,డిసెంబర్,19 డి డి 9**



వార్ గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ ఆరోపించారు. శుక్రవారం సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర చౌరస్తాలో ఉపాధి హామీ పేరు మార్చి నిర్వీర్యం చేయడానికి నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల కేటాయింపు కుదించిందని అన్నారు. దేశంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం కోట్లాదిమంది వ్యవసాయ కూలీల ప్రయోజనాల కోసం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చిందని తెలిపారు. సంవత్సరానికి ₹ 100 రోజులు పని దినాలు లభిస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఈ పథకం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని తెలిపారు .ఈ పథకాన్ని బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో 86 వేల కోట్ల నుండి 60 వేల కోట్లకు కుదించిందని తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ అనుకూల విధానాల అవలంబిస్తూ గ్రామీణ పేదలను విస్మరిస్తుందని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి దాని జవసత్వాలు లేకుండా చేయడం సబబు కాదని అన్నారు. ఈ విషయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి ,గుండు రామస్వామి, కడారి నాగరాజు ,కొట్టే కృష్ణారావు, క్యాతం సూర్యనారాయణ, కన్నోజు సదానందం,గుండు లెనిన్, కందుల రాజేశ్వరి,మంచాల కవిత, పిట్టల అరుణ్,సిరిపల్లి జీవన్, డాక్టర్ ఐలయ్య ,మడకం రాజు, పాల్గొన్నారు.

## భద్రాచలం లో వీధి కుక్కల స్వైరవిహారం

- **భయంగుప్పిట్లో కాలనీవాసులు**
- **చిన్నారిపై దాడి.. ప్రశ్నిస్తే దుర్భాషలాడుతున్న యజమాని**
- **పట్టించుకోని పంచాయతీ అధికారులు**
- **ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం**

**భద్రాచలం డిసెంబర్ 19 ( డిడి9 వార్త )**

అశోక్ నగర్ కాలనీలోని గీతాంజలి హోటల్ పక్క సందులో వీధి కుక్కల బెడద మితిమీరిపోతోంది. కాలనీకి చెందిన లక్ష్మీ అనే గృహిణి సుమారు 15 నుండి 20 వీధి కుక్కలను పెంచుకుంటూ, వాటిని రోడ్డు పైకి వదులుతుండటంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ కుక్కలు గుంపులు గుంపులుగా చేరి అటుగా వెళ్లే ప్రజలపై, ముఖ్యంగా చిన్న పిల్లలపై విరుచుకుపడుతున్నాయి.

**చిన్నారిపై దాడితో మొదలైన ఆందోళన**

ఇటీవల కాలంలో రోడ్డుపై ఆడుకుంటున్న ఓ చిన్నారిపై ఈ కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో ఆ బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానికులు సదరు మహిళను ప్రశ్నించగా, ఆమె బాధ్యతారహితంగా వ్యవహరించడమే కాకుండా.. స్థానికులను బూతులు తిడుతూ, కుక్కలను వారి మీదకే ఉసిగొల్పుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భయం నీడలో పాఠశాల విద్యార్థులు:**

ఈ సందును ఆనుకునే ఎండిఓ ఆఫీస్ పార్కు ఉండటంతో, నిత్యం వందలాది మంది పిల్లలు, తల్లిదండ్రులు ఈ దారి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. ఎప్పుడు ఏ కుక్క తమపైదాడి చేస్తుందోతెలియనిస్థితిలో పిల్లలను బయటకు పంపాలంటేనే తల్లిదండ్రులు వణికిపోతున్నారు. "కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది, వాటి వల్ల ప్రాణాపాయంపొంచి ఉంది.ఇప్పటికైనా గ్రామ పంచాయతీఅధికారులుస్పందించి,ఆకుక్కలనువెంటనేఅక్కడినుండితరలించి,కాలనీవాసులకురక్షణకల్పించాలి"అనిస్థానికులు



డిమాండ్చేస్తున్నారు.అపశ్రుతిజరగకముందే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారుకోరుతున్నారు.

## భద్రగిరిలో వైకుంఠ శోభ.. నేటి నుంచే 'అధ్యయనోత్సవాలు'

- **ముస్తాబైన దక్షిణ అయోధ్య**
- **దశావతారాల్లో దర్శనమివ్వనున్న రామయ్య**
- **29న కనువిందుగా గోదావరిలో హంసవాహనంపై తెప్పోత్సవం**
- **30న ముక్కోటి ఏకాదశి.. ఉత్తర ద్వార దర్శనం**
- **జనవరి 16న భద్రాద్రి ప్రత్యేకం 'విశ్వరూప సేవ'**



**భద్రాచలం, డిసెంబర్ 19 ( డిడి9 వార్త )**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రం అధ్యయనోత్సవాలకు ముస్తాబైంది. భూలోక వైకుంఠంగా పిలిచే భద్రగిరిపై శ్రీ సీతారామచంద్ర స్వామి వారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు డిసెంబర్ 20 శనివారం నేటి నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. జనవరి 12 వరకు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులు రామయ్యను వివిధ అవతారాల్లో దర్శించుకుని తరించే ఘడియలు ఆసన్నమయ్యాయి.

**అవతారమూర్తిగా భద్రాద్రి రామయ్య**

అధ్యయనోత్సవాల్లో భాగంగా ఈనెల 20 నుంచి 29 వరకు 'పగల్ పత్తు' వేడుకలు నిర్వహిస్తారు. ఈ పది రోజుల పాటు స్వామివారు రోజుకోక అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ, వామన, పరశురామ, రామ, బలరామ, కృష్ణ అవతారాల్లో రామయ్యను చూసి భక్తులు పులకించనున్నారు. అనంతరం డిసెంబర్ 30 నుంచి జనవరి 12 వరకు 'రాపత్తు' ఉత్సవాలు జరగనున్నాయి.

కీలక ఘట్టాలు తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం ఉత్సవాల్లో అత్యంత కీలకమైన తెప్పోత్సవం ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు పవిత్ర గోదావరి నదిలో జరగనుంది. హంస వాహనంపై సీతారామ లక్ష్మణులు విహరిస్తూ భక్తులకు కనువిందు చేయనున్నారు. ఇక డిసెంబర్ 30న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తెల్లవారుజామున 5 గంటల నుంచి 6 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. వైకుంఠ ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**విశ్వరూప సేవ ప్రత్యేకం**

జనవరి 16న నిర్వహించే 'విశ్వరూప సేవ' భద్రాద్రి క్షేత్రానికే పరిమితమైన ప్రత్యేక వేడుక. ముక్కోటి దేవతలందరినీ ఒకే చోట కొలువుదీర్చి చేసే ఈ పూజా కార్యక్రమాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం దేవస్థానం అధికారులు, జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు